# ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య
www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 06 డిసెంబర్ 2024 , పేజీలు 08


# ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందించిన ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం వరమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్.టి.సి. బస్



డిపోలో ఏర్పాటు చేసిన ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు గొప్ప అవకాశం అని అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను అధికారుల సమన్వయంతో జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం వరమని, సంవత్సర కాలంగా ఎంతో మంది మహిళలకు లబ్ధి చేకూరిందని అన్నారు.మహాలక్ష్మి పథకం విజయవంతంలో ఆర్.టి.సి. అధికారులు, డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్‌లు, సిబ్బంది పాత్ర కీలకమైనదని అన్నారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ఎన్నో




కార్యక్రమాలు చేపడుతుందని,జిల్లాలో మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణం సజావుగా సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం డిపోలకు నూతన బస్సులు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా త్రాగునీరు, మూత్రశాలల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రాత్రి సమయంలో వెలుగు ఉండేలా చర్యలు తీసుకోవాలని




అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మారుమూల గ్రామాలకు సైతం బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఉద్యోగ, వ్యాపార, పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లే మహిళలను ప్రోత్సహిస్తూ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విశ్వనాథ్,ఆర్.టి.సి.అధికారులు,సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

### ఆరోగ్య పాఠశాల ప్రారంభించిన 22 రోజుల్లోనే

# విద్యార్థుల్లో ఘనణీయమైన మార్పు

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల మంచి భవిష్యత్తు కు రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పం తో జిల్లా పాలనాధికారి రాజర్షి షా రూపొందించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమం సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, స్టూడెంట్ చాంపియన్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా మండలాల నుండి వచ్చిన ప్రభుత్వ పాఠశాలల స్టూడెంట్ చాంపియన్ లు వారి వ్యక్తిగతంగా మార్పులు,తోటివారిలో, కుటుంబంలో మార్పులు



తీసుకురావడం జరిగిందని వారి మాటల్లో జిల్లా పాలనాధికారి వివరించారు. ( మిగితా...2లో )

విద్యార్థులకు

# నాణ్యమైన విద్య అందించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి



### మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం

# అమలుపరచి ఏడాది కాలం పూర్తి

- మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో మహిళలు ఎంతగానో లబ్ధి
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

2 లో



### విద్యార్థులకు నాణ్యమైన విద్య

2 లో

# బోధనతో పాటు

## మెరుగైన వసతులు కల్పించాలి

- గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐటిలో ప్రవేశాలు పొందారు
- ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలి
- పరీక్షల నిర్వహణ, క్యాంపస్ వాతావరణం, బోధన నాణ్యత, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి
- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



# ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దు

## .. అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్

**ఆసిఫాబాద్ ప్రతినిధి ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పులుల సంచారం నేపథ్యంలో స్పష్టమైన సమాచారాన్ని మాత్రమే ప్రజలకు తెలియజేసేందుకు కృషి చేయాలని జిల్లా ఆటవిశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ గురువారం ప్రకటనలో తెలిపారు. తప్పుడు పుకార్లు, వార్తలు వ్యాప్తి చేయడం జరుగుతున్నట్లు గమనించడం జరుగుతుందన్నారు. తప్పుడు ప్రచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు



పేర్కొన్నారు. భయాందోళన సృష్టించడం సరి కాదన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చిన సమాచారాన్ని ప్రచురించే ముందు అటవీ శాఖ అధికారులతో ధ్రువీకరణ చేసుకోవాలని కోరారు. తప్పుడు వార్తలు ప్రచారం చేయడం కాకుండా సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ చేస్తే వారిపై శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### ఆరోగ్య పాఠశాల ప్రారంభించిన 22 రోజుల్లోనే

# విద్యార్థుల్లో ఘననీయమైన మార్పు

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**మొదటి పేజీ తరువాయి..,**

ఆరు సూత్రాలను పాటిస్తూ పాఠశాలల్లో ఉదయం ప్రార్థన సమయం లో, సాయంత్రం సమయంలో ఉపాధ్యాయులు చెప్పే వాటి పై అవగాహన చేసుకొని ఇంట్లో తల్లిదండ్రులతో చర్చించడం జరుగుతుందని, అలాగే కుటుంబంలో మద్యం,పొగాకు సేవిస్తే వచ్చే అనారోగ్యాల పై క్లుప్తంగా వివరించి వాటికి దూరంగా



ఉండాలని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.విద్యార్థుల్లో పొగాకు, గుట్కా తినేవారు సైతం ఇక నుండి వాటి జోలికి వెళ్లమని ప్రతిజ్ఞ చేశారని వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా తెలియని విషయాలు తెలుసుకొని వాటిని పాటిస్తూ ఆరోగ్యంగా,ఒత్తిడికి లోను కాకుండా, విద్యార్థులు సొంతంగా పరిశుభ్రత అలవాట్లను పాటిస్తూ, చేతులు శుభ్రం చేసుకొని తిన్న తరువాత ప్లేట్స్ శుభ్రం చేసుకొని పద్ధతి పాటించడం జరుగుతున్నదని అన్నారు.ఆరోగ్య పాఠశాల కు ముందు ఆరోగ్య పాఠశాల ప్రారంభించిన తర్వాత విద్యార్థుల్లో చాలా మార్పులు చోటు చేసుకున్నాయని, ఈ కార్యక్రమం ఇంకా ముందుకు సాగాలని తెలిపారు.అలాగే కొంత మంది పిల్లలు భోజనం చేసేటప్పుడు కూరగాయలు, టమాటా, కరివేపాకు, తదితర తినకుండా పడేసేవారమని వాటి పోషక విలువలు తెలిసిన తర్వాత తింటున్నమని, అలాగే కోడి గ్రుడ్లు తినని వారు కూడా తింటున్నారని, అరటి పండ్లు, పల్లి భట్టి, తదితర వాటిని ఇష్టంగా తింటున్నామని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటున్నామని, విద్యార్థులు వారి మాటల్లో వివరించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి విద్యార్థులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలు విని, ఈ ఆరోగ్య పాఠశాల కార్యక్రమం జిల్లాలో 14 నవంబర్ 2024 ప్రశ్రభించి ఈ రోజు కు 22 రోజులు గడిచాయని, విద్యార్థులకు కలిగిన లాభాలు,పిల్లలలో కలిగిన మార్పులు వ్యక్తిగత పరిశుభ్రత పిల్లలు సొంతంగా పరిశుభ్ర త అలవాట్లను అలవర్చుకోవడం మంచి శుభ పరిమణామన్నారు .ఈ సందర్భంగా స్టూడెంట్ చాంపియన్ లకు సర్టిఫికెట్స్ అంగజేశారు.ఈ కార్యక్రమం ప్రతి విద్యార్థికి చేరువయ్యేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఆరోగ్య పాఠశాల ద్వారా ప్రతి విద్యార్థుల్లో అవగాహన కలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, మండల విద్యాధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రైతుల ఖాతాలలో

# 10 కోట్ల 80 లక్షల

### రూపాయలు జమ

#### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,డిసెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 10 కోట్ల 80 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ గురువారంయ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాల ద్వారా 11 వేల 635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత 673 మంది రైతుల ఖాతాలలో 10 కోట్ల 80 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 13 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

# అమహాలక్ష్మి ఉచిత బస్సు పథకం అమలుపరచి ఏడాది కాలం పూర్తి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**
మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో మహిళలు ఎంతగానో లబ్ధి పొందుతున్నారని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం పట్టణంలోని టీజీఎస్ఆర్టిసి బస్టాండ్ లో మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం అమలుపరచి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సమావేశం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు డిపో పరిధిలో 11.54 కోట్ల మంది ప్రయాణికులు ఈ పథకాన్ని ఉపయోగించుకున్నట్లు తెలిపారు. దీని ద్వారా డిపోకు 63 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది అన్నారు. ఉచిత బస్సు పథకం ను ఉపయోగించుకుంటూ మహిళలు దూరప్రాంతాలకు వెళ్లి విద్య, వైద్యం వంటి మెరుగైన సేవలను పొందగలుగుతున్నారు అని తెలిపారు. ఇటువంటి పథకాల ద్వారా మహిళ సాధికరిత సాధించవచ్చు అన్నారు. మహిళలు మరింత మెరుగ్గా ఈ పథకాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణాలు చేసే మార్గాల్లో రద్దీకి తగ్గట్లు బస్సుల సంఖ్యను పెంచాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.మహిళలతో కలెక్టర్ ముచ్చటించి ఉచిత బస్సు పథకం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలందరూ ప్రభుత్వం అమలుపరుస్తున్న ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యన్ని పాటించాలని, మరుగుదొడ్లు, బస్టాండ్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిజిఎస్ఆర్టిసి అదిలాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) ప్రణీత్ కుమార్, నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి, తహసిల్దార్ రాజు, ఆర్టీసీ అధికారులు, ప్రయాణికులు, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### అవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

# జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి

**జైనూర్ డిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని జైనూరు మండలం శివనూర్, కొద్దుగూడ, బూసిమెట్ట క్యాంపు లలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, ఆహార పదార్థాల నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, పాఠశాల అభివృద్ధి కొరకు చేయవలసిన పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అవిద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలి

#### - రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి

**నిర్మల్ ప్రతినిధి డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**
బాసర ఐఐఐటి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి అధికారులను ఆదేశించారు.గురువారం బాసర ఐఐఐటీ ని విద్యా కమిషన్ చైర్మన్ సందర్శించి విద్యార్థులు, అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమైన అంశాలను చర్చించారు. విద్యా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరంగా చర్చించారు. విద్యార్థుల అభిప్రాయాలు, వారి అవసరాలు, సమాధానాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ఐఐఐటీ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐఐటిలో ప్రవేశాలు పొందారన్నారు. విద్యతోపాటు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ, క్యాంపస్ వాతావరణం, బోధన నాణ్యత, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. వర్సిటీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, తదితర సౌకర్యాలను అధికారులు విద్యా కమిషన్ చైర్మన్ కి వివరించారు.అనంతరం వంటగది, తరగతి గదులు, బాలికల వసతి గృహాన్ని పరిశీలించి అధికారులకు విద్యా కమిషన్ చైర్మన్ పలు సూచనలు చేశారు. వంటగదిలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. క్లాస్ రూమ్ లో విద్యార్థులకు అందుబాటులో ఉండే సదుపాయాలు, ఫర్నిచర్ స్థితి, బోధన సామగ్రి, సాంకేతిక వనరుల అందుబాటులో ఉంచాలని సూచించారు. మ్యూజిక్, జిమ్, బ్యాడ్మింటన్ కోర్టు, సందర్శించి భద్రతా చర్యలు, సీసీటీవీ, సెక్యూరిటీ, మంచినీటి సరఫరా పరిశీలించి పరిశుభ్రత ను పాటించాలని సిబ్బందికి సూచించారు.బాసర మండలంలోని బిద్రెల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన విద్యా కమిషన్ ఛైర్మెన్.అనంతరం బాసర మండలంలోని బిద్రెల్లి ప్రభుత్వ పాఠశాలను విద్యా కమిషన్ ఛైర్మెన్ సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు.ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, తరగతి గదులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, విద్యా కమిషన్ ఛైర్మెన్

ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, తరగతి గదులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి తనిఖీ చేసి ఆయా పాఠశాలలు వసతి గృహాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు ప్రభుత్వ నియమాల ప్రకారం నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనశాల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం నర్సాపూర్ కేజీబీవీ ని సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమాలలో విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్, ఐ ఎఫ్ టి మాజీ డైరెక్టర్ మురళీదర్శన్, కార్యాలయ పర్యవేక్షకులు రణధీర్ సాగి, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు గిరిజన సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, మోహన్ సింగ్, శ్రీనివాస్, ముధోల్ మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు పవన్ చంద్ర, శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసన, రాస్తారోకో

## - దద్దరిల్లిన అంబేద్కర్ చౌక్

**లక్షెటిపేట,డిసెంబర్5,సూర్య మేజర్ న్యూస్**
మాటల గారడితో కేంద్రంలోని బీజేపీ సర్కార్ దేశ ప్రజలను మోసం చేస్తుందని, దేశ అభివృద్ధి లేకుండా




పాలన చేస్తున్నారని,కులాలు,మతాల మధ్య ఘర్షణలు సృష్టించడంతో దేశ ప్రజల మానసికంగా 30 ఏళ్ళు వెనక్కి వెళ్లారని,సంక్షేమ రంగాలను పూర్తిగా విస్మరించందని జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి పేర్కొన్నారు.గురువారం పట్టణంలో మోడీ మోసం దేశం ఆగం పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అంబేద్కర్ చౌరస్తాలో నిరసనకు చేసిన అనంతరం రాస్తారొఖో నిర్వహించారు.బారీగా ట్రాపిక్ జాంకావడంతో పోలీసులు నచ్చజెప్పడంతో ధర్నా విరమించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో బీజేపీ దేశ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు నెరవేర్చక పోగా,కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ,దేశాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని,బీజేపీ నాయకులకు, ప్రభుత్వానికి ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్లు లోపాయికారి ఒప్పందం చేసుకుని, అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు.అభివృద్ధి పై చర్చకు సిద్ధామా అంటూ బీజేపీ నాయకులకు సవాలు విసిరారు. రానున్న రోజుల్లో అభివృద్ధికి వ్యతిరేకంగా బీజేపీ నాయకులు ఎలాంటి నిరసనచేసిన కౌంటర్ ఇస్తామని హెచ్చరించారు.సాద్యమైతే అభివృద్ధిలో పాలు పంచుకోవాలే తప్ప అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోబోమంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అర్జీపిఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, మండల అధ్యక్షులు పింగిళి రమేష్, మున్సిపల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం,జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ చెందర్ రావు, గడ్డం శ్రీనివాస్,ఆకుల రాజేందేర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, అంకతి శ్రీనివాస్ కౌన్సిలర్లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాందేని వెంకటేష్,మండల అధ్యక్షులు బొప్పు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీ టెండర్లను వెంటనే రద్దు చేయాలి

**ఉట్నూర్,డిసెంబర్05,సూర్య మేజర్న్యూస్**



ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిసిసి టెండర్లను వెంటనే రద్దు చేయాలని తుడుందెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదీరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన నాయకులతో కలిసి మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలకు ఆహార సమాగ్రి,మరియు కస్మోటీక్స్ సరఫరాకు జిసిసి ద్వారా టెండర్లను బహిరంగంగా ప్రకటించకుండా కేవలం ఈ టెండర్ల పేరుతో ప్రకటించి, ఇతర జిల్లాల వారే కాక ఇతర రాష్ట్రాల వారు సైతం వచ్చి టెండర్లు వేస్తున్నారని, దానిని రద్దు చెయ్యాలని డిమాండ్ చేసారు. స్థానిక గిరిజన యువతను ప్రోత్సహించాల్సిన అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై ఇతరులకు టెండర్లు కేటాయిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జైవంత్ రావు, పుర్క బాపురావు, నాయకులు పాల్గొన్నారు.

### ఆత్మీయ సమ్మేళనంలో

# మంచిర్యాల జిల్లా

### నిరుద్యోగ కళాకారులు

**జన్నారం, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :**
హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంచిర్యాల జిల్లా నిరుద్యోగ కళాకారులు బుధవారం పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు , సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెలను మంచిర్యాల జిల్లా కళాకారులు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా నిరుద్యోగ ఇన్చార్జి కొండుకూరి రాజు మాట్లాడుతూ అర్హత గల నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను నిరుద్యోగ కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంచిర్యాల జిల్లా కు చెందిన నిరుద్యోగ కళాకారులు అవునూరి సత్తయ్య, ఆకుల నరసయ్య, రేగుంట హరీష్, చొప్పదండి కిషన్, సల్ల వెంకటేష్, నరేష్, రవికుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు కొంకటి రాజేశ్వరి, ఝాన్సీ రాణి, మంజుల,బత్తుల శారద, సంగీత, తదితరులు పాల్గొన్నారు.




### ఎమ్మెల్యేను కలిసిన

# వడూరు గ్రామ

### మాల సంఘం సభ్యులు

**నేరడిగొండ, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని వడూరు గ్రామానికి చెందిన మాల సంఘం సభ్యులు గురువారం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సదనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మాల సంఘ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు,మాల సంఘం సమస్యలను ఎమ్మెల్యేకు



వివరించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంఘ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు ఎమ్మెల్యేను కలిసిన వారిలో లక్ష్మన్న, సంజీవ్ తదితరులు ఉన్నారు.

# 6 గ్యారంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## - బెల్లంపల్లి ఆర్డీవోకు వినతి పత్రం

## అందజేసిన ఎంసిపిఐ(యూ) నాయకులు

**బెల్లంపల్లి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎంసిపిఐ (యూ) నాయకులు బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని రంగాల అభివృద్ధి కృషి చేస్తామని,రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే వాటిని విస్మరించిందన్నారు.రాష్ట్రంలో వెంటనే 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్



గవర్నమెంట్ అధికారంలో ఉన్నప్పుడు పరిపాలనలో ప్రజా సంక్షేమంలో చేసిన వాగ్దానాలను అమలు చేయడం లేదని నీళ్లు, నిధులు నియామకాలు పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ తెలంగాణను అప్పుల ఊబిలో దించాడని, కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వస్తే అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక బహిరంగ సభల్లో వాగ్దానాలను, చేశారని అధికారంలోకి రాగానే వచ్చిన మూడు నెలల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఏడాది అయింది. మీరు చేసిన ఏ ఒక్క వాగ్దానం సంపూర్ణంగా అమలు కాకుండా మొదటి వార్షికోత్సవ విజయోత్సవాలు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ప్రచారం చేసుకుంటున్నారని, కానీ ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న విషయం గమనించలేక పోతున్నారని వారు తెలిపారు. ఇకనైనా ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఆర్ యు పార్టీ నాయకులు పసిలేటి వెంకటేష్, సబ్బని రాజేంద్రప్రసాద్, ఆరేపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రభుత్వ పరిపాలనకు నిరసనగా బిజెపి బైక్ ర్యాలీ

**రామకృష్ణాపూర్,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్.**
తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పదవి కాలంలో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక ప్రజలను వంచించింది అని రాష్ట్ర బిజెపి పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలలో భాగంగా




గురువారం మందమర్రి నుండి రామకృష్ణాపూర్ సూపర్ బజార్ వరకు బైకుర్యాలీ నిర్వహించడం జరిగింది, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఆరుముళ్ల పోశం, బిజెపి రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్, అసెంబ్లీ కన్వీనర్ అట్ల రమేష్ మాట్లాడుతూ... 2023లో అసెంబ్లీ ఎన్నికల వేళలో 100 రోజుల్లో ఆరు గ్యారంటీ లతో ఏడాదిలో 66వ వాగ్దానాలు ఐదేళ్ల పదవీకాలంలో మేనిఫెస్టో హామీలను నెరవేస్తామని ప్రజలకు మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పదవి కాలంలో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక ప్రజలను వంచించింది అని అన్నారు, మహిళలకు ప్రతినెల 2,500 ఆర్థిక సాయం ఇవ్వలేదు, 18 సంవత్సరాల నుండిన చదువుకునే ప్రతి అమ్మాయికి స్కూటీ ఇవ్వలేదు, ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయల ఆర్థిక సాయం తులం బంగారం ఇవ్వలేదు, రైతు భరోసా కింద రైతుకు కౌలు రైతుకు ఏడాదికి 15000 రూపాయలు ఇవ్వలేదు, వ్యవసాయ కూలీలకు 1200 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రెండు లక్షల నియమకాలు చేపడతామన్నారు కానీ ఇంతవరకు నోటిఫికేషన్లు ఇవ్వలేదు, నాలుగు లక్షల ఇందిర ఇండ్లు నిర్మిస్తామని ఒక్క పునాది అయినా వేయలేదు, అమరవీరులకు ఇంకా ఇవ్వని 250 చదరపు గదా భూమి ఇవ్వలేదు, వృద్ధులకు ఇంకా ఇవ్వని 4 వేలు పెన్షన్స్ 5 లక్షల రూపాయలు విద్య భరోసా కాదు ఉత్తమ మాటలే మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ హామీ అబద్ధమే ఆడబిడ్డలకు ప్రతినెల అం జిల్లాదరిని 2500 మహాలక్ష్మి అని మోసం చేసి కాంగ్రెస్ లో అధికారులకు వచ్చారు అని అన్నారు,ఈ కార్యక్రమంలో బంగారు వేణుగోపాల్. ఠాగూర్దన్ సింగ్. మాసు సత్యనారాయణ. మాజీ సర్పంచి సంజీవరావు. వైద్య శ్రీనివాస. జీ రెడ్డి కళాధర్ రెడ్డి. ఓరుగంటి సాయి కృష్ణ. డివి దీక్షితులు.మార్తా కుమారస్వామి. సంతోషం నాయక్. బద్రి సతీష్. మోత్కూరు దేవేందర్. దుర్గం రాజశేఖర్. ఈదునూరి రంజిత్. మామిడాల రాజయ్య. పాకాల శ్రీలత. తోట పద్మ. గజ్జల వెంకన్న. పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ.. 6 అబద్ధాలు... 66 మోసాలు

- మారింది పాలకులే.. పాలన కాదు...
- హామీలు అమలు చేయకుండా విజయోత్సవాల ? - బీజేపీ నాయకులు





మందమర్రి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.

అబద్ధాల హామీలను ప్రకటించి కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకుందని, ఏడాది పాలన ముగిసినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుండా విజయోత్సవ సభలు చేసుకోవడం ఏమిటని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన వైనంపై భాజపా నాయకులు నిప్పులు చెరిగారు. భాజపా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ సూచన మేరకు కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ, 6 అబద్ధాలు, 66 మోసాలు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు తెలిసే విధంగా నినాదాలు చేసుకుంటూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 100 మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు డీవీ దీక్షితులు, ఆరుముళ్ళ పోశం లు మాట్లాడుతూ మారింది పాలకులే కానీ పాలన కాదని, ఎంతోమంది ప్రాణ త్యాగాలతో తెలంగాణ ప్రజలు ఏ ఆశయాల కోసం పోరాడి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నారో ఆ ఆశయాలకు విరుద్ధంగా గతంలో బీఆర్ఎస్ కుటుంబ పాలన అహంకారపూరితంగా కెసిఆర్ పాలన కొనసాగిందో అదే విధంగా ఇప్పుడు కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతోందని బిజెపి నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలు ఇచ్చి ఏడాది గడుస్తున్న ఇప్పటి వరకు హామీలు నెరవేర్చలేదని, స్కూటీ తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని వారు విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన బాధ్యత మాపై ఉందని అందుకే ప్రజల తరఫున బిజెపి ప్రశ్నించడానికి సిద్ధమైందని, యువతకు ఇప్పటివరకు ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదని, ఫీజు రియంబర్స్మెంట్ కూడా విడుదల చేయలేదని, ఈ కారణంగా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పాత బస్టాండ్ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి మార్కెట్ లోని ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర ఆలయం, పాలచెట్టు, దొరల బంగ్లాలు మీదుగా ఆర్వేవన్, పాత జిఎం ఆఫీస్, రామకృష్ణాపూర్ రామాలయం మీదుగా రాజీవ్ చౌక్ నుండి సూపర్ బజార్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, చెన్నూర్ నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్, జైపూర్ ఇన్చార్జి మల్యాల రాజమల్లు, సభ్యత్వ నమోదు కన్వీనర్ కోలేటి శివ, మందమర్రి ఇన్చార్జి దేవరకొండ సంజీవరావు, రాష్ట్ర నాయకులు రాంటెంకి దుర్గరాజు, సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కట్ల తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షులు రామ్ కిష్టయ్య, పోతునూరి రాజేందర్, యూత్ నాయకులు రంగు శ్రీనివాస్, కామెర రవి, బూత్ అధ్యక్షులు పోరిపెల్లి శ్రీనివాస్, వంగల గణపతి, పిల్లి శంకర్, సదానందం, మందమర్రి పట్టణ, రూరల్ కమిటీ నాయకులు, క్యాతన్ పల్లి పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలలో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలి.. జిల్లా కలెక్టర్ అభిలాష

నిర్మల్ డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్



సీఎం కప్ పోటీలలో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువార ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కప్ క్రీడలు ఈనెల ఏడవ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఔత్సాహికులైన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనడానికి రేపటి వరకు (అనగా ఈనెల ఆరో తేదీ వరకు) ఆన్లైన్లో CMCUP2024.telangana.gov.inలింకు ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డ్, పాస్ పోర్టులతో నమోదు చేసుకోవచ్చని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయాల్లో నమూనా దరఖాస్తు ఫారములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర వివరములకు 9951198890 నెంబరును సంప్రదించవచ్చునన్నారు. సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలు కోరారు.

## ప్రజలకు బ్యాంకులు మెరుగైన సేవలు అందించాలని

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

నిర్మల్ డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్

ప్రజలకు బ్యాంకులు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ వార్షిక సంస్థలకు రెండో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకులో అందజేసిన రుణాల వివరాలను







అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బిఐ ఎల్ బిఒ గిమతి, నాబార్డ్ డిడిఎం వీరభద్రుడు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఎస్పీ ప్రభాకర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రామారావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, మెప్మా పిడి సుభాష్, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే

# ప్రతి విద్యార్థికి రాయడం, చదవడం రావాలి

- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి







నిర్మల్ డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే ప్రతి విద్యార్థికి రాయడం, చదవడం రావాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాల పెరుగుదలకు చేపట్టవలసిన చర్యలపై అధికారులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదవడం రాయడం వచ్చేలా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచే బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించేందుకు వీలుగా పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యచరణలు రూపొందించి చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. మెరుగైన విద్యతోపాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలపై ఉపాధ్యాయుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారులు ప్రతి మంగళ, శుక్రవారాల్లో తనిఖీ చేస్తూ విద్య, భోజనం, కల్పిస్తున్న వసతులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని వసతిగృహాల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాల్ లు, విద్య శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, జిల్లా విద్యాధికారి పి. రామారావు, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, రాజేశ్వర్ గౌడ్, మోహన్ సింగ్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 06 డిసెంబర్ 2024

## బెల్లంపల్లి కాంటా చౌరస్తాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామకరణం

**- మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత.**

**బెల్లంపల్లి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి లోని కాంటా చౌరస్తాకు డిసెంబర్ 6న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం చేయనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు. గతంలోనే ఆయన పేరును కౌన్సిల్ తీర్మానం చేసిందని, తెలిపారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున ఆయన వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాగా నామకరణంలో భాగంగా నేమ్ బోర్డు శిల ఫలకం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో, దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ అభిమానులు ప్రజలందరూ పాల్గొనాలని వారు తెలిపారు.



## యువకులు క్రీడల్లో రాణించాలి

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**బజార్ హత్నూర్,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్** మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ బజార్ హత్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రిబ్బన్ కట్ చేసి క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభించారు. అనంతరం బజార్ హత్నూర్ మండల టీమ్ కు జెర్సీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని క్రీడలతో మానసికోల్లాసం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేను కలిసిన జేపీసీ, వీఆర్ఏ సభ్యులు

**నేరడిగొండ, డిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని ఎమ్మెల్యే నివాసములో జేపీసీ వీఆర్ఏ సభ్యుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. జిల్లాలో వయసు పైబడిన 61 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ కుటుంబ సభ్యులకు వారసత్వంగా జీతాలు ఇప్పించేందుకు అసెంబ్లీలో ప్రస్తావించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తప్పకుండా మీ సమస్యలను బి ఆర్ఎస్ నాయకులతో సంప్రదించి అసెంబ్లీలో మాట్లాడుతానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జేపీసీ, వీఆర్ఏ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అర్హులైన పేదలకు లబ్ధి చేకూరేలా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్** రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు లబ్ధి పొందే విధంగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం మొబైల్ యాప్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలు సొంత ఇంటి స్థలం కలిగి ఉన్న వారికి ఇందిరమ్మ కమిటీ, అధికారులతో కూడిన బృందం గుర్తించి ఎంపిక చేయాలని, నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున 4 లక్షల 50వేల ఇండ్లకు మొదటి విడత పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని జిల్లాలలో గల గిరిజనులకు ఈ ఇండ్లతో పాటు అదనంగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, పంచాయితీ రాజ్ ఈ. ఈ. ప్రభాకర్, గృహ నిర్మాణ శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## యువజన అధ్యక్షున్ని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**బోథ్, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్** అఖిలభారత యువజన కాంగ్రెస్ పటిష్ఠ నిర్మాణానికి ఆన్లైన్ ద్వారా ఓటింగ్ నిర్వహించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపి నేడు ఫలితాలు విడుదల చేసిన సందర్భంగా బోథ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా యాటకారి రాజు ముదిరాజ్ విజయం సాధించారు ఆయనకు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి మరింత పార్టీని బలోపేతం చేస్తానని యాటకారి రాజు రాష్ట్ర నాయకత్వానికి హామీ ఇచ్చారు.తన ఎన్నికకు సహకరించినయువజన కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.



## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రాలను వికలత్వ పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత సకాలంలో సదరం శిబిరానికి హాజరుకావాలని తెలిపారు. ఈ నెల 9న మూగ/చెమిటి, 10న కంటి చూపు, 23న మానసిక వైకల్యం, 24న ఎముకల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఈ నెల 6న బహిరంగ విచారణ

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి బి.వినోద్ కుమార్**

**మంచిర్యాల,డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ వారు వెనుకబడిన తరగతుల కులములు, కుల సంఘాల ప్రతినిధుల నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించవలసిన రిజర్వేషన్ల విషయంలో ఆసక్తి గల అభ్యర్థుల నుండి సమర్పణలు, అభ్యర్థనలు, ఆక్షేపణలు స్వీకరించేందుకు ఈ నెల 6వ తేదీ ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి బి. వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బి.సి. కులస్తులు, బి.సి. కుల సంఘాల నాయకులు ఈ బహిరంగ విచారణకు హాజరై తమ సమర్పణలు, అభ్యర్థనలు, ఆక్షేపణలు, సలహాలను సమర్పించాలని తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి,**

**ముధోల్, డిసెంబర్5:సూర్య మేజర్ న్యూస్** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం, హాస్టల్ వసతులను కల్పించాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి అన్నారు. ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళితో కలిసి కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పలు సబ్జెక్ట్ లలో ప్రశ్నించారు. ఉపాధ్యాయులు సరిగా బోధించాలని సూచించారు. ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, తరగతి గదులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి తనిఖీ చేసి ఆయా పాఠశాలలు వసతి గృహాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు ప్రభుత్వ నియమాల ప్రకారం నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనశాల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. .ఈ కార్యక్రమాలలో విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్, ఐ ఎఫ్ టి మాజీ డైరెక్టర్ మురళీధర్శన్, కార్యాలయ పర్యవేక్షకులు రణధీర్ సాగి, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు గిరిజన సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, మోహన్ సింగ్, శ్రీనివాస్, ముధోల్ మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు పవన్ చంద్ర, శ్రీకాంత్,ముధోల్ ఎంపీడీఓ శివ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







సూర్య

శుక్రవారం 06 డిసెంబర్ 2024

# స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే పేదరిక నిర్మూలన సంస్థ ధ్యేయం

### - డి.ఆర్. డి.ఏ ఐకెపి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ హేమలత

**బోథ్, డిసెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక సంఘంలోని పేద నిరుపేద మహిళలను బ్యాంకు శ్రీనిధి మండల సమాఖ్య పీఎంఈ పీఎంఈజీపి ఇతర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాల ద్వారా రుణాల అందించి వారికి ఉపాధి కల్పించి లక్ష్యాధికారి నుంచి కోటేశ్వరులుగా మార్చాలనేదే రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ యొక్క ముఖ్యదేయమని డిఆర్డిఏ ఐకెపి సంస్థాగత నిర్మాణ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ టి హేమలత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 1 నుంచి ఈ నెల 9 వరకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పేద నిరుపేద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు. మైక్రో ఎంటర్ప్రైజ్ మిల్క్ అనిమల్ పౌల్ట్రీ పౌల్ట్రీ మదర్ యూనిట్ మీసేవ మహిళా క్యాంటీన్ మిల్క్ పార్లర్ మ్యారేజ్ ఈవెంట్ మొబైల్ క్యాంటీన్ స్టిచ్చింగ్ సెంటర్స్ ఫుడ్ ప్రాసెసింగ్ అద్దె బస్సులు. సోలార్ సెట్లు వడ్డీ లేని రుణాలు రుణబీమా ప్రమాద బీమా అమ్మ ఆదర్శ పాఠశాల తదితర పథకాలపై గ్రామ సంఘాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పై అన్ని పథకాలపై సీసీలు వివో ఏలు ఏపీఎం మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది.మండలంలోని సోనాల పట్నాపూర్ బోత్ కనుగుట్ట కౌటా పార్టీకి చింతలపూడి దన్నూర్ బాబే రా, కంటేగాం, పిప్పల్దరి తదితర గ్రామాలలో గ్రామ సంఘాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సీసీలు బీవోలు కలిసి మహిళా సంఘాలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామ




సంఘంలో జెండాపై మహిళల చేత ప్రతిజ్ఞ ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సంఘం కట్టుబాట్లు గ్రామ సంఘం సమావేశాలు పనితీరు బ్యాంక్ నుంచి తీసుకుంటున్నా రుణాలు సక్రమంగా చెల్లించి మరింత అప్పు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు.స్వయం సహాయక సంఘంలో చేరిన ప్రతి మహిళలకు ప్రభుత్వమే రెండు రకాలు బీమా చేస్తుందని ఒకటి రుణబీమా మరొకటి ప్రమాద బీమా. ఈ భీమలను ప్రభుత్వమ మహిళల పెరిట ప్రీమియం చెల్లించి బీమా చేస్తుందని అన్నారు. ఇది కేవలం సంఘంలో ఉన్న మహిళలకు మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ప్రతి మహిళ బ్యాంకు నుంచి 2 లక్షల లోపు వరకు రుణాలు తీసుకొని సహజ మరణం పొందితే ఆ మహిళ యొక్క పేరుపై బ్యాంకులో ఇంత అప్పు ఉంటే అంత అప్పుని రుణబీమా పథకం కింద ప్రభుత్వం బ్యాంకు బాకీ చెల్లిస్తుంది. ప్రమాద బీమా లో సంఘంలో ఉన్న మహిళలు రోడ్డు విద్యుత్ పాముకాటు, పిడుగు ఏదైనా ప్రమాదవశాత్తు మరణం పొందితే ప్రభుత్వం ఆ మహిళా వారసులకు 10 లక్షల రూపాయల భీమా చెల్లిస్తుందని డిపిఎం ఐబీ మేడం హేమలత పేర్కొన్నారు. సంఘంలో చేరడానికి 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి మహిళ అర్హతగా గుర్తించారని సంఘంలో బయట ఉన్న మహిళలందరూ ఈ నెల 31 వరకు సంఘంలో చేరితే వారి కూడా భీమ వర్తిస్తుందని అన్నారు. సంఘంలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే బాధ్యత పేదరిక నిర్మల సమస్త తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో. డిపిఎం ఐబి డిపిఎం పి హేమలత ఏపీఎం మాధవ్. సీసీలు సంజీవ్. ఎం గంగాధర్ బి గంగాధర్ శకుంతల సుభద్ర లక్ష్మయ్య పోసాని విజయలక్ష్మి గ్రామ సంఘాల వివోఏలు కార్యాలయ సిబ్బంది గ్రామ సంఘాల కార్యనిర్వాక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటల పోటీలో పాల్గొనేవారు దరఖాస్తు చేసుకోవాలి

**జన్నారం, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

ముఖ్యమంత్రి కప్పు 2024 వాలీబాల్ అండర్ 18 సంవత్సరాలు నిండిన వారంతా ఈనెల 6 సాయంత్రం వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశి కళ, ఎంఈఓ విజయకుమార్ లు ఒక ప్రకటనలో కోరారు. కబడ్డీ, కొకో, ఓపెన్ టు ఆల్, అథ్లెటిక్స్ లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 7, 8 తేదీలలో గ్రామస్థాయిలో, ఈనెల 10, 11, 12 తేదీలలో మండల స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనేవారు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికే పోటీలో పాల్గొనడం జరుగుతుందని వారు తెలిపారు.

# నిషేధిత గంజాయి పట్టివేత

**చింతలమానేపల్లి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం, కౌటాల సిఐ ముత్యం రమేష్ ల చూచనతో చింతల మానేపల్లి మండలంలోని రవీంద్రణగర్1 గ్రామానికి చెందిన హరిధాస్ సర్దార్ అనే వ్యక్తి గంగాపూర్ శివారులో కెనాల్ రోడ్ సమీపంలో అమ్మడానికి సిద్ధంగా ఉంచిన 181. 30 గ్రాముల గంజాయిని పట్టుకోవడం జరిగింది. గంజాయి స్వాధీనం పరుచుకొని నిందితుడిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు. ఈ పట్టివేతలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు



# ఏజెన్సీ ప్రాంతాల ఇందిరమ్మ ఇండ్లుకు అదనంగా ఇస్తానని హామీ ఆడే గజేందర్

**నేరడిగొండ,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదని అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాలలోని పేదలపై ప్రతేక్య దృష్టి సారించాలని మంత్రి సీతక్క ముఖ్య రేవంత్ రెడ్డి ని కోరడం తో ఏజెన్సీ ప్రాంతాల ఇందిరమ్మ ఇండ్లు అదనంగ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆడే గజేందర్ తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలు సఫలంగా విజయం



సాధించాయి. రైతులు రుణ మాఫీతో ప్రభుత్వం పట్ల సంతృప్తిగా ఉన్నారు. ప్రజాపాలన విజయ వంతంగా సాగుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి చిరకాల కోరిక ఇంటి నిర్మాణం లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అందించి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటుంది అని అన్నారు. శాసనసభ ఎన్నికల ముందు కొందరు నియోజకవర్గ నాయకులు తమ ప్రభుత్వం ఏర్పడ్డాకా బోథ్ నియోజకవర్గంలో ఏజెన్సీ ప్రాంతాలను తీసేస్తానాని అన్నారు. అలాంటి మాటలు మూర్ఖులు మాత్రమే మాట్లడుతారు అని కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఈ సమావేశంలో యూవజన రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రావ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపాలపల్లి శ్రీధర్,బోథ్ కాంగ్రెస్ యువ జన అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి ఉన్నారు.

# ఏఐటీయూసీ ద్వారా సమావేశం

**శ్రీరాంపూర్,డిసెంబర్5,సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గనిలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ గేట్ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హాజరయ్యారు, ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, మొన్న జరిగిన 50వ స్ట్రక్చర్ సమావేశాల్లో ఎన్నికల్లో ఇచ్చిన చాలా హామీలు యాజమాన్యంతో పలు అంశాలపై అంగీకారం కుదిరిందని, వాటిలో ముఖ్యమైనవి మైనింగ్ స్టాప్ , సూపర్వైజర్స్, ట్రేడ్స్మన్, ఈ పీఆపరేటర్లు మెడికల్ అండ్పెట్ అయితే వారికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని, సీఎండీతో జరిగే సమావేశంలో చర్చి స్తామని అన్నారు.డిస్మిస్ అయిన జేఎంఈటీలు అందరినీ తిరిగి జేఎంఈటీలుగా తీసుకోనున్నారు. మిగతా డిస్మిస్ ఉద్యోగుల విషయంలో కమిటీ వేసి పరిష్కరిస్తామని అన్నారు. ఈపి ఆపరేటర్లకు డీ నుంచి సీ, సీ నుంచి బీ. గ్రేడ్ ఖాళీలతో సంబంధం లేకుండా టైం బౌండ్ పదోన్నతులు ఇవ్వడానికి అంగీకరించారు అని అన్నారు. క్యాడర్ స్కీములను మూడు నెలల్లో పరిష్కరించడానికి అంగీకారం కుదిరింది అని, 13 డిసెంబర్ నుంచి మార్చివరకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే యాజమాన్యం అంగీకరించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య ,




బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా ,అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ, కొమురయ్య, వైస్ ప్రెసిడెంట్ కిషన్ రావు, ఫిట్ కార్యదర్శిలు సారయ్య, సదానందం, నర్సింగరావు,లక్ష్మణ్, మురళి చౌదరి, మైనింగ్ స్టాప్ నాయకులు పారుపల్లి రాజేందర్,చంద్రశేఖర్, పిట్ నాయకులు సదానందం, యాదగిరి ,పవన్, బానేష్, తిరుపతి,రాజ్‌కుమార్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల వాడకంతోనే నాణ్యమైన దిగుబడులు

### - వ్యవసాయాధికారి జి కల్పన

**మందమర్రి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

భూసార లోపం వల్ల భూమి తన సహజత్వం కొల్పోతుందని, సేంద్రియ ఎరువుల వాడకంతోనే సాధ్యమని, రైతులు భూమిని సారవంతంగా పెట్టినప్పుడే నాణ్యమైన పంట దిగుబడులను సాధించేందుకు అవకాశం ఉందని జిల్లా వ్యవసాయాధికారి జి కల్పన రైతులకు సూచించారు. ప్రపంచ భూ సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆమే ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత, వ్యవసాయ వ్యర్థాలను కంపోస్టు చేయడం, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించే విధంగా భూ సంరక్షణ, పరిరక్షణకై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ రోజు రోజుకు భూసారం తగ్గడంతో పాటు సేద్యపు భూములు కుంచించుకు పోతున్నాయని, దీనికి విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగు మందులు వాడటం కారణమని అన్నారు. పంటల సాగులో నేల స్వభావం సాంద్రతను తెలియజేసే భూసార పరీక్షలు నిర్వహించి తదనుగుణంగా జీవన ఎరువులను వినియోగించాలని, నాణ్యమైన నేలల కోసం భూసార



పరిరక్షణతోనే నాణ్యమైన నేలలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శన విధానం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు వివిధ పంటలలో పోషక పద్ధతులను పాటించాలని అన్నారు. రైతులు భవిష్యత్ తరాలకు నాణ్యమైన నేలను అందించాలంటే, భూసార పరిరక్షణ విధానాలైన వాలుకు అడ్డంగా దున్నుట, వరి లో దమ్ము చేయుటకు కేజ్ వీల్స్ కు బదులుగా రోటావేటర్ వాడటం, పశువుల పేడ నేలకు అందించుట, సేంద్రియ వ్యవసాయ విధానాలు పాటించుట, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు, మండలంలోని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

## -ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**భైంసా టౌన్,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి సర్కార్ పేద ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 1 నుండి ఐదవ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఆర్ గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు అమలుపరచకుండా మోసం చేస్తుందన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు 12,000 కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, ఇంటర్మీడియట్ బాలికలకు స్కూటీలు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై అసెంబ్లీలో బిజెపి ఆధ్వర్యంలో 8 మంది ఎమ్మెల్యేలు ఎండగడతామన్నారు, నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, నాయకులే తన బలమని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎవ్వరికి భయపడవద్దన్నారు. కాంగ్రెస్ సర్కార్ బిజెపి ఎమ్మెల్యేలు చోటవున్న వివక్ష చెబుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని కలవడం జరిగిందని వచ్చే బడ్జెట్లో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి, అభివృద్ధి చేస్తామన్నారు. ముధోల్ నియోజకవర్గం లో తన ఏడాది పాలనలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేశానని, నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం మెడలు వంచి, అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులు 30 కోట్ల రూపాయలతో ముధోల్ నుండి పంచ గుడికి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. తన హయాంలోనే సిరాల ప్రాజెక్టుకు 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పిప్రి ఎత్తిపోతల పథకానికి 19 కోట్ల రూపాయల నిధులతో పాటు, కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1500 ఎకరాలకు అదనంగా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. గడ్డేన్న వాగు ప్రాజెక్టు ద్వారా గతంలో లేని విధంగా అదనపు గ్రామాలకు సాగునీరుస్తున్నామన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 30 డాక్టర్ల నియమించి ఐసియూ ఏర్పాటు చేశామన్నారు. అంతకుముందు ప్రోగ్రాం కమిటీ నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ,చార్జి షీట్ ను చదివి వినిపించారు. మహిళలు, రైతులు, విద్యార్థులు ప్రభుత్వం తమకు చేస్తున్న అన్యాయాన్ని సభలో వినిపించారు.జనసభ విజయవంతం ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగడుతూ చేపట్టిన జనసభ విజయవంతమైంది. మండలాల నుండి పెద్ద మొత్తంలో జనం, నాయకులు కార్యకర్తలు ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ కి చేరుకున్నారు. కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడి సమ్మె రాజు, పైడిపల్లి గంగాధర్, బిజెపి ప్రోగ్రాం జిల్లా సహా కన్వీనర్ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు మహిళా నాయకులు, మండలాల అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# సంవత్సర పాలనలో రజకుల అభివృద్ధి శూన్యం

## -తెలంగాణ రజక నేత సుంకెట పోశెట్టి



**భైంసా టౌన్,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రజకజాతికి ఎలాంటి అభివృద్ధి జరగలేదనడంలో అతిశయోక్తి లేదని తెలంగాణ రజక నేత సుంకెట పోశెట్టి అన్నారు. కోఠిలోని మహిళా విశ్వ విద్యాలయానికి చాకలి ఐలమ్మ నామకరణం చేశారు.ఐలమ్మ కుటుంబంనుండి ఒకరికి రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ ప్రకటించారు. కాని ఇంతవరకు ఎలాంటి నియామకం,ప్రమాణ స్వీకారం లేదని తెలిపారు.అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో కార్పొరేషన్, ఫెడరేషన్ చైర్ పర్సన్ లను నియమించారు.కాని రాష్ట్ర రజక ఫెడరేషన్ చైర్ పర్సన్,వాషర్ మన్ ఫెడరేషన్ చైర్ పర్సన్ ను నియమించకపోవడంలో ఆంతర్యమేమిటో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రజక జాతికి సమాధానం చెప్పాల్సిన నైతిక బాధ్యత ఉందని తెలంగాణా రజక బీసీ-ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి ప్రశ్నించారు.ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన సంవత్సరంలో రజక జాతి అభివృద్ధి కోసం,వాషర్ మన్ ఫెడరేషన్ చైర్ పర్సన్ పాలక మండలిని నియమించి, 500కోట్ల నిధులను విడుదల చేయాలనీ, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వృత్తి ధారునికి 5వేల రూ.పెన్షన్ మంజూరు చేయాలని, రజక నిరుద్యోగ యువతకు ఎలాంటి షరతులు లేని 50శాతం సబ్సిడీతో కూడిన 10లక్షల రుణాలను అందజేయాలని,ప్రభుత్వా నామినేట్ పదవులలో రజక జాతికి పెద్ద పీట వేయాలని,రజకుల చిరకాలపు వాంఛ అయిన ఎస్సీ జబితాపై కసరత్తు చేయాలనీ సుంకెట పోశెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అలాగే రానున్న స్థానిక ఎన్నికలల్లో బీసీ లోని ఎ. బి. సి. డి వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లను అమలు చేసి రజక జాతికి చెందిన నాయకత్వానికి అభివృద్ధి చేయాలని,చేయని ఎడల రానున్న స్థానిక ఎన్నికలల్లో రజక జాతి సత్తా ఏమిటో చూయించు తామని ఆయన డిమాండ్ చేశారు.

# పాబైక్ ర్యాలీకి అనుమతి ఇవ్వక పోవడంతో

## భైంసాలో బిజెపి శ్రేణుల రాస్తారోకో

**భైంసా టౌన్,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై భైంసా లో బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహిస్తామంటే ప్రభుత్వం, పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో గురువారం బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద మొత్తంలో రాస్తారోకో చేపట్టి రహదారిపై బైఠాయించారు.ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా, లేదా ఇంకా నిజాం పాలన కొనిసాగుతున్నామా అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఉదయం నుండి మండలాల వారీగా బిజెపి శ్రేణులు ర్యాలీ తీయడానికి ప్రయత్నిస్తే పోలీసులు ఫోన్ లు చేసి అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ విషయమై అసెంబ్లీలో మాట్లాడతామన్నారు. అనంతరం ప్రోగ్రాం నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు అధికారుల తీరుపై మండిపడ్డారు.రాస్తారోకోలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



# 1.6 కేజీల గంజాయి పట్టివేత

**వాంకిడి డిసెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలోని సవాతి గ్రామానికి చెందిన షిండె శ్యాంరావులో ఇంట్లో అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన ఎండు గంజాయిని టాస్క్ ఫోర్స్ అధికారులు గురువారం పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ వివరాల ప్రకారం పక్కా సమాచారం మేరకు శ్యాంరావు ఇంట్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన సుమారు రూ.40 వేల విలువ గల 1600 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైందని తెలిపారు. గంజాయిని సీజ్ చేసి, నిందితున్ని వాంకిడి పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ పేర్కొన్నారు. తనిఖీల్లో టాస్కోర్స్ ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్లు మధు, రమేష్, దేవేందర్, సంజీవ్, సిబ్బంది పాల్గొన్నారు.



# పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

## - సింగరేణి కార్మికులకు పదోన్నతి పత్రాల అందజేత - ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ

**మందమర్రి డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

ఉద్యోగంలో వచ్చే పదోన్నతి బాధ్యత పెంచుతుందని, సమర్థవంతంగా విధులు నిర్వహించించి సింగరేణి మనుగడకు పాటుపడాలని ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సింగరేణి అధికారులు అన్నారు. ఏరియాలోని వివిధ గనుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు పదోన్నతులు పొందగా వారికి గురువారం ఏరియా లోని కేకే5 గని పై నిర్వహించిన కార్యక్రమంలో పదోన్నతి పొందిన కార్మికులకు గని అధికారులతో కలిసి గుర్తింపు సంఘం నాయకులు పదోన్నతి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ పదోన్నతి పొందిన కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ప్రమోషన్ల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూచే పరిస్థితి ఉండేదని ప్రస్తుతం సంస్థలో ఖాళీలు ఉండటంతో వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని గుర్తింపు సంఘం కోరగా, సింగరేణి యాజమాన్యం స్పందించి అర్హులైన వారందరికీ ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో జనరల్ మజ్దూర్ గా ఉంటే అన్ని పనులు చేయాల్సి వచ్చేదని ఇకపై ఏ ప్రమోషన్ వచ్చిందో అట్టి పనినే చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో యాక్టింగ్ చేసిన వాళ్లందరికీ ప్రమోషన్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కేకే 5 గనిలో ఎస్డిఎల్ యంత్రాలపై యాక్టింగ్ చేస్తున్న ఉద్యోగులకు ఖాళీలతో సంబంధం లేకుండా ప్రమోషన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ ప్రవీణ్, ఏఐటీయూసీ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ విక్రమ్ సింగ్, కుమారస్వామి, కేకే5 గని వైస్ ప్రెసిడెంట్ గోవిందుల రమేష్, ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్, మైనింగ్ స్టాఫ్ ఫిట్ సెక్రటరీ బానోతు నాగేశ్వర రావు నాయక్, సేఫ్టీ కమిటీ సభ్యులు మేకల సంతోష్, పంగ చంద్రశేఖర్, ఊదరి శ్రీకాంత్, భూక్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# శబరిమల మహాపాద యాత్ర చేసిన కన్నా స్వామిని సన్మానించిన గురుస్వామి కృష్ణమూర్తి

**రామకృష్ణాపూర్,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్.**

అయ్యప్ప మాల ధరించి రామకృష్ణాపూర్ నుండి శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి మహా పాదయాత్ర చేసిన పట్టణానికి చెందిన కన్నా స్వామిని స్థానిక విజయ గణపతి దేవాలయంలో గురుస్వామి కృష్ణమూర్తి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ కన్న స్వామి మాల ధరించి ఐదు సంవత్సరాలు గడుస్తుందని అప్పటి నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం మహా పాదయాత్రతో శబరిమల అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకోవడం జరుగుతుందని ఇదేవిధంగా 18వ సంవత్సరం వరకు మహా పాదయాత్ర చేస్తానన్న కన్నస్వామికి అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయంలోని అయ్యప్ప దీక్షాపరులకు భిక్షను ఏర్పాటు చేశారు. పట్టణంలోని అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్షా సమావేశం

**మందమర్రి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

సిరుల మాగాణి సింగరేణి మరో వసంతంలో అడుగు పెట్టబోతున్న తరుణంలో ఈ నెల 23 న నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ




దినోత్సవ వేడుకల నిర్వహణపై మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అధ్యక్షతన అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏరియాలోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిఎం మాట్లాడుతూ ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 23 న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ వేడుకలో అన్ని రకాల ఆహార స్టాల్స్, కంపెనీకి సంబంధించిన సేవా సమితి స్టాల్స్ ఏర్పాటు చేయాలని, అలాగే ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిఎం తెలిపారు. సింగరేణి దినోత్సవ వేడుకలకు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ్ ప్రసాద్, ఏఎస్ఓ రవీందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్వీఎస్ ఆర్ కే ప్రసాద్, డీజీఎం ఐఈడి రాజన్న, డీజీఎం కేకే-5 ప్రవీణ్ ఫటిక్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, అటవీ అధికారి రమణారెడ్డి, ఐటి డివై మేనేజర్ రవి, సివిల్ ఎస్ఈ జయప్రకాష్, వర్క్ షాప్ ఎస్ఈ కృష్ణారెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి రవి, గని మేనేజర్లు, సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా న్యాయవాది నస్పూరి ఉమాకాంత్

**మంచిర్యాల, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా న్యాయవాది నస్పూరి ఉమాకాంత్ నియమకమయ్యారు. ఈ మేరకు బెల్లంపల్లి పట్టణానికి చెందిన న్యాయవాది నస్పూరి ఉమాకాంత్ కు జిల్లా అధ్యక్షులు డా ఉదారి చంద్రమోహన్ గౌడ్ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉదారి చంద్రమోహన్



గౌడ్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు క్రియాశీలకంగా పని చేస్తున్న నస్పూరి ఉమాకాంత్ ను నియమించామని, వీరి సేవలను జిల్లా స్థాయిలో వినియోగించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఉమాకాంత్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ ల అభ్యున్నతికి కృషి చేస్తానని, ప్రస్తుత సమయంలో అతిపెద్ద బీసీ సంఘంగా గుర్తించబడుతున్న జాతీయ బిసి సంక్షేమ సంఘంపై గురుదర బాధ్యత ఉందని గుర్తు చేసే విధంగా తనపై నమ్మకంతో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్రమోహన్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## యూత్ మండల అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం

**లక్షెటిపేట,డిసెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్**

మున్సిపాలిటీ స్థానిక ఐబిలో గురువారం. లక్షెటిపేట మండల , దండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు గా ఎన్నికైన మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు రాందేని వెంకటేష్, లక్షెట్టిపేట మండల యూత్ అధ్యక్షులు బోప్ప సుమన్, దండేపల్లి మండల యూత్ అధ్యక్షుడు సిరికొండ నవీన్ అధ్యక్షులుగా. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా లక్కాకుల సృజన్ మున్సిపాలిటీ , మండల. దండేపల్లి పార్టీ నాయకులు . కలిసి సన్మానం . కార్యక్రమం. ఈ కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్. ఆరిఫ్. చెల్లా నాగభూషణం.. నవాబ్ ఖాన్. శ్రీకర్. సురేష్. కాంగ్రెస్. నాయకులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం కేసులో నిందుతునికి నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 5,000/- రూపాయల జరిమానా

**నిర్మల్ డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలంలోని ఒక గ్రామంలో ఎల్లుల చెందు ఎలియాస్ ఎల్లుల చంద్రశేఖర్ తండ్రి శేఖన్న నివాసము ద్యంగాపూర్ అను నాతడు తేదీ 31. 03. 2021 రోజున 15 సంవత్సరాల మైనర్ బాలిక పై అత్యాచార ప్రయత్నం చేయగా ఈ విషయములో ఫిర్యాదురాలు తల్లి నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు



నమోదు అయినది అప్పటి ఎస్సై సోమ సుమన్ కేసు నమోదు చేయగా మరియు అప్పటి డిఎస్పి డి ఉపేందర్ కేసు దర్యాప్తు చేసి నేరస్తునీపై చార్జి సీటు కోర్టులో వేసినారు కోర్టులో స్పెషల్ పీపీ వై.విశ్వాస్ రెడ్డి పదిమంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి నందున నేరస్తునిపై నేరం రుజువైనందున నేరస్తునికి ఫోక్సోకోర్ట్ న్యాయమూర్తి నేరస్తునికి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూపాయలు ఐదువేలు జరినామ విధిస్తూ గురువారం తీర్పు వేలువరించినారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని,. పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు అత్యాచార కేసులలో ప్రత్యేక చొరవ తీసుకునీ చట్టం నుండి నేరస్తులు తప్పించుకోకుండ చూస్తారని తెలిపారు. పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన ప్రాసిక్యూషన్ అధికారి విశ్వాస్ నగర్ రెడ్డి, అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులు ఉపేందర్ రెడ్డి అదనపు ఎస్పి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జైకిస్టు, ప్రభాకర్ హెడ్ కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావుని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

**నిర్మల్ డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా పొద్దుటూరి సమరసింహారెడ్డి, నిర్మల్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు సయ్యద్ అర్షదుద్దీన్, నిర్మల్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు మొహమ్మద్ సబిలు గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



నూతనంగా ఎన్నికైన నాయకులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అర్జుమండ్ అలీ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సోమ భీమ్ రెడ్డి, సీనియర్ నాయకులు కొట్టే శేకర్,రఫీ,మామడ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,సబా కలీం ,వాజీద్ ,మజర్ ,ఉస్మాన్ ఖాన్ ,కీసర్ ,అజర్,ఎజాస్,తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం

**తానూర్,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండల కేంద్రంలో అంబులెన్స్ షెడ్ ఏర్పాటు చేసి మండల ప్రజలకు అంబులెన్స్ అందుబాటులోకి తీసుకురావాలని ఝరి(బి)గ్రామస్తులు తహసిల్దార్ లింగామూర్తికి గురువారం వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్రి(కే)గ్రామ మాజీ సర్పంచ్ మారుతి పటేల్,ఝరి(బి) గ్రామ మాజీ ఉప సర్పంచ్ జె.రాములు,ఝరి(బి)గ్రామస్తులు గైక్వాడ్ సాయినాథ్, శ్రీనివాస్, మల్లేష్ తది తరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**భైంసా టౌన్,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని పులేనగర్ సుభద్ర నిలయం శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు సాంఘీక శాస్త్రంలోని పారిశ్రామిక విప్లవం పాఠ్యాంశంలో భాగంగా బైంసాలోని పత్తి ఫ్యాక్టరీకి వెళ్లి యంత్రాల ద్వారా ఉపయోగాలు,పత్తి




పంటకు ధర ఎలా నిర్ణయిస్తారో,పత్తిలోని తేమను తెలుసుకోవడం,పత్తి నుండి గింజలను వేరుచేయడం,గింజల నుండి నూనె,పశువుల దాన తయారుచేయడం,నూనెను శుద్ధి చేయడం,కన్వేయర్ బెల్ట్ ద్వారా ఉపయోగాలు వంటి విషయాలను పాఠశాల ప్రబంధకారిని సభ్యులు చందూలాల్ ప్రత్యక్షంగా విద్యార్థులకు కృత్యాలు చేయిస్తూ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్,పాఠశాల విద్యార్థులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన మహాంత్ అర్జున్

**మందమర్రి, డిసెంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా నియమితులైన జక్కిడి శివచరణ్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని శివ చరణ్ రెడ్డి నివాసంలో గురువారం ఆయనను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహంత్ అర్జున్ మాట్లాడుతూ శివ చరణ్ గెలుపు చారిత్రకమని, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కు నాయకత్వం వహించేందుకు ముందుకు రావడం హర్షణీయమన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అంకితమై పార్టీ అభివృద్ధికి శివ చరణ్ రెడ్డి కృషి చేశారని, దేశంలోని యువత భవిష్యత్తును బంగారు మయంగా రూపొందించడంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ బృందం కీలక పాత్ర పోషించాలని కోరారు. యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుని నాయకత్వంతో, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు యువతను చైతన్యవంతులు గా తీర్చి దిద్దడంతో పాటు యువతలో అర్థవంతమైన మార్పును తీసుకువస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని యువ శక్తిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు తరాలకు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తులా కృషి చేయాలని కోరారు. నూతన అధ్యక్షుని నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసి యువతను చైతన్య వంతులుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ప్రాజెక్ట్ అధికారి

**ఉట్నూర్ డిసెంబర్ 05 సూర్య మేజర్ వార్తలు**

ఉట్నూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఐటిడిఏ పీఓ ఖుష్బూ గుప్తా 10 కంప్యూటర్ సిస్టంలు,2 ప్రింటర్, 2 ఇన్వెటర , 40 ఫ్యాన్ లు మంజూరు చేయడం జరిగిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీ. ప్రతాప్ సింగ్ తెలిపారు, కేబీ ప్రాంగణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాదాపుగా 90% మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నరని, కంప్యూటర్ గ్రూప్ లో అధిక సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారని, ఈ విషయంపై ఇటీవల ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా గారిని కలసి కంప్యూటర్ లు, ప్రింటర్, ఫ్యాన్,ఇన్వెటర లు అందించాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా గారు తమ కళాశాలకు 10 కంప్యూటర్లు,2 ప్రింటర్, 2 ఇన్వెటర్లు,40 ఫ్యాన్ లు అందించి కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించినందుకు పిఓ గారికి విద్యార్థులు మరియు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పి ఓ, ఐ టి డి ఏ గారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరాలను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , డి పి ఓ ప్రవీణ్ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.